గురజాడ

(మిగత 5వ పేజీ తరువాయి)

విశ్వమానవ ప్రేమను బోధించిన కోమల హృదయుడు అప్పారాయ కవిత్వజ్ఞుడు

"మనవాళ్ళు వట్టివెధవాయిలోయ్ డామిట్ కథ అడ్డం తిరిగింది" "ప్లీస్ ఫ్రయర్ లా' అలామొహంవేలాడే శాపమోయ్" వంటి వలుకుబళ్ళు వారి కలంలోంచి పైకుబికి తెనుగు వారి భాషలోనూ, సాంఘిక జీవనంలోనూ శాశ్వతంగా నిలిచిపోయాయి

ఆంధ్ర సారస్వతంలో గురజాడ అడుగుజాడ ఎన్నటికీ మాసిపోదు. కలం పట్టిన ప్రతివ్యక్తీ వారిని సంస్మరించక తప్పదు

గుంటూరు న్యూస్

దిన పత్రికను అమ్మేందుకు గుంటూరు జిల్లాలోని అన్ని ముఖ్యప్రాంతములలోను సమర్థులైన ఏజంట్లు కావలయును. వివరములు కోరువారు

గుంటూర్ న్యూస్ గుంటూరు-2కి వ్రాయండి

(అర్ 2034)

భార్య

(కథానిక)

శ్రీమతి జె. సుబ్బలక్ష్మి

గడచిన ఏడేళ్ళ కుటుంబ జీవితంలో ఎన్నడూ ఇలా జరగలేదు ఇదే మొదటిసారి ఇదివరకెప్పుడూ ఇంత అవమానం పొందలేదు సుశీల. ఆమె మనసు చివలితమయింది. ఆవేదనతో కన్నీరు కూడా యింకిపోయింది "ఇలాంటి బ్రతుకు బ్రతికి ఏం ప్రయోజనం? పిడికెడు అన్నంకోసం పురుషుణ్ణి ఆశ్రయించాలి కదా! అతను తిరస్కరించితే సహించుకోవాలి అవమానం చేస్తే వూరుకోవాలి అమ్మా నాన్నా చదువు చెప్పించి వుంటే నాకిలాంటి పరిస్థితి ఏర్పడేదా? అంతో-యింతో సంపాదించేదాన్ని. అవసరం వచ్చినపుడు ఒకటి రెండు రూపాయలు ఖర్చు చేసుకునే స్వేచ్ఛ కూడా వుండేది పెళ్ళయి ఏడేళ్ళయినా నన్నువారు సరిగ్గా అరంచేసుకోరెందుకు? అబ్బ! ఎంత కఠిన హృదయం వారిది? ఎంత సంకుచితమయిన మనసు? ఎవరూ దిక్కు లేదని తెలిసీ కూడా వారు అలా అనవచ్చా? 'డబ్బు కావాల్సివుంటే మీవాళ్ళు ఎవరున్నారో వాళ్ళనడుగు'.... "అన్న నూర్యారావు మాటలు ఆమె చెవులో ఇంకా ప్రతిధ్వనిస్తోనాయి చనిపోయి తన తండ్రి గుర్తుకు రాగానే ఆమె కళ్ళు చెమ్మగిల్లాయి

"పదకొండు గంటలయింది వర్షాకాలం కావడంవల్ల మధ్యాహ్నమయిందేమోననిపిస్తోంది రోజూ ఈ సమయానికి నేను వూరికే కూర్చునే దాన్నా? బట్టలు వుతికి, ఆరేసి, జడ వేసుకుని నా కూతురు హేమను జడ వేసి, ఇద్దరూ భోజనానికి కూర్చునే వాళ్ళం. హేమ నిజంగా చాలా తెలివైన పిల్ల ఎప్పుడూ ఎండలో ఆడటమంటే దానికి చాలా యిష్టం

సుశీల మంచం మీద దొర్లుతూనే వుంది. హఠాత్తుగా హేమ జ్ఞాపకానికొచ్చింది "హేమఎక్కడకుపోయింది. ఆమె అప్పటినుంచీ కనిపించడం లేదే. వారు కేకలేసేటప్పుడు ప్రక్కింటి లలిత తీసుకెళ్ళిందేమో? లలిత చాలా తెలివిమీరాలు. భార్యా-భర్తల పోటాట ఫలితం పిల్లలు అనుభవించాల్సి వుంటుందని ఆమెకు బాగా తెలుసు"

"హేమ ఎక్కడ ఆడుకుంటున్నా వారు ఆఫీసుకు పోయే వేళకు సరిగ్గా హాజరవుతుంది ఎవరు బలవంతం చేసినా ఆగదు. నేను వంటపనిలోవున్నప్పుడు దాన్ని వెతుక్కుంటూ, వెళ్ళాలంటే అవుతుందా? అదీ కాక వారు కూడా "నువ్వు దాన్ని సరిగ్గా చూసుకోవు- చూడు యింట్లోనే వుండదు" అంటారు ఒక్కసారి ఇద్దర్నీ కూర్చోపెట్టి 'నిన్నుచూస్తే యికనీ కూతుర్ని చూడక్కరలేదు!' అని వేళాకోళం చేస్తారు. ఇంకోసారి కూతురి నెత్తుకుని ముద్దు పెట్టుకుంటారు. అప్పుడు నేను 'అాల్లేండి మీ ముద్దు. మీరేమో రెండు నిమిషాలు ముద్దు చేసి ఆఫీసుకు వెళ్ళిపోతారు కాని దాన్ని రోజంతా చూసుకునే నాకు తలప్రాణం తోకకొస్తుంది' అంటూంటేదాన్ని "

"అవునా హేమా? మీ అమ్మను రోజంతా తిప్పలుపెడతావా? సరే.... తయారయ్యావ్ నువ్వుకూడా....మీ అమ్మ నన్ను....." అని వారన్నప్పుడు నేను వారివంక అరపూర్ణంగా చూసేదాన్ని. జాడు పట్టి హడుకునేవారు. హేమ మాత్రం నవ్వుగారి చిరుకు చేతులు చుట్టేది. నేను టిఫిన్ క్యారియర్‌లో టిఫిన్ పెడుతూంటే తండ్రి-కూతురి ముద్దులాటలను చూసి మురిసిపోయేదాన్ని ఆనందంతో వుప్పొంగిపోయే దాన్ని వారు ఆఫీసు నుంచి అలసిపోవచ్చినప్పుడు హేమ వారికి స్నేహపూర్వకత చెప్పేది. నిర్జీవమైన ఫ్లెట్‌లో విసిగి వచ్చిన వారికి అప్తులు మేమిద్దరమే- నేనూ, హేమ

సుశీల మంచం మీద నుంచి లేచింది. ఆమె తనకు తెలికుండానే ఈ మాటలన్నీ నెమరు వేసుకుంటోంది. మనసు చాలా విచిత్రమయింది. సూర్యారావు ఇలాంటి వాడని తెలిసికూడా అతని విషయాన్నే ఆలోచిస్తోంది

"ఇవాళ టిఫిన్ క్యారియర్ బిల్ మీదవుంది. కోపంలో దాన్ని మరచిపోయారు. దాని కోసం నేనెందుకు బాధపడాలి? ఇవాళ నన్ను అనరాని మాటలన్నీ అనిపోలేదా? ఏమైనా అనుకోనీ-నేనిరోజు సినిమాకు వెళ్ళేది తప్పదు బోంచేసిన తరువాత అటునుంచే హేమను తీసికెళ్ళొచ్చు సినిమా నుంచి యింటికి వచ్చేసరికి సాయంకాలమవుతుంది అవనీ - స్నేహితురాళ్ళతో కలసి అలా వెళ్ళి వస్తే మనసు హాయిగా వుంటుంది. నేనేం రోజూ సినిమాకు వెళుతూనా? యిరుగు పొరుగు వాళ్లతో ఎప్పుడూ బాతాఖానీ పెట్టుకుంటానా? ఎక్కడికయినా వెళ్ళొద్దామనుకుంటే డబ్బు కావాలి. కాని ఎక్కడినుంచి తేవాలి? డబ్బు నాదగ్గర ఎక్కడుంటుంది? కాని ఈ రోజు సినిమాకు వెళ్ళితీరాలి. ఎదురింటావిడకి మాటిచ్చాను. అవతలివైపు వాళ్ళు కూడా వస్తారు వాళ్ళందరూ వచ్చి "మీరు కూడా వస్తారాండి?" అని అడిగితే "రా" ననడానికవుతుందా? అందుకని ఒప్పుకున్నా. కొంచెం గాలితగిలి నట్టవుతుంది. దీపంపెట్టే వేళకు యింటికొచ్చేస్తే సరిపోతుంది మళ్ళీప్రారంభమవుతుంది కదా....వంట చేయాలి...అంట్లుతోముకోవాలి...."

"అదవాళ్లు ఎప్పుడన్నా బయటికి వెళ్తే మగవారికయ్యే నష్టమేమిటి? పట్టణాలలో వుంటే ఆడవాళ్ళు సినిమాకు వెళ్ళనే వెళ్ళరా? మగవారు ఆఫీసు నుంచి అలసి ఇంటికొస్తారు. కాస్త హాయిగా విశ్రాంతి తీసుకుందామనిపిస్తుంది మరి పెళ్ళాం పిల్లలతో కలసితిరగడానికిసాధ్యమా? వాళ్ళేమో రావడం వీలుపడదు పోత నీయింటి పనంతా అయిన తరువాత ఆడవాళ్ళు కాసేపు అలాతిరిగి వస్తే వాళ్ళకు వచ్చే నష్టమేమిటి?"

కాని వారి స్వభావం అలాకాదు వారు కెలవు దినాలలోనన్నూ - కూతురినీ షికారుకు తీసికెళ్తారు. షికారు కెళ్ళడమంటే వారికి చాలా ఇష్టం నాకు కూడా ఇష్టమే వారితో మాటాడుతూ వెళుతుంటే ఎంతసేపయినా ఇంటికి తిరిగి రావడమే మరచిపోయేదాన్ని. వీరేస్తే హాతురాళ్లు పిలిచినా నేను వెళ్ళేదాన్ని కాదు కాని ఇవాళ మాత్రం వాళ్ళతో సినిమాకెళ్ళే అవసరం వచ్చింది మీరు మాతోవుంటే అయ్యే సంతోషం ఇంకెవరున్నా కాదండి మీరు ఎన్నో విషయాలు చెబుతారు; మీరు తప్పకుండా రావాలి....." అని పొద్దున్నే చెప్పివెళ్ళారు.

అందుకని నేను వారు ఆఫీసు కెళ్ళేముందు అడిగాను. రెండు రూపాయిలుంటే యివ్వండి. అని వారు ముందు నా మాటలను గమనించలేదు. కాని తరువాత నవ్వుతూ అన్నారు "ఒక టోతేది రావడానికంకా పదిరోజులున్నాయి యింటిదనాగారం అవ్వడే ఖాళీ అయ్యిందా?"

"మీకెప్పుడూ వేళాకోళమే! నాకివాళ రెండు రూపాయలుతప్పకుండా కావాలి"

. సుశీల గమ్మత్తుళానం అడగడం లేదని సూర్యారావు కొంచెం గంభీరంగానే ప్రశ్నించాడు :

"ఇంటికి ఏమన్నా కావాలా?"

"ఇంటికి కాకపోయినా నాస్వంత ఖర్చులకు డబ్బు అవసరంలేదా? ఇరుగు పొరుగు అడవాళ్ళంతా సినిమాకెళ్తున్నారు. నేను కూడా వెళుతానండి...." సుశీల మామూలుగానే అంది.

సూర్యారావుకు కోపం వచ్చింది.

"సినిమాకెళ్ళాలేమిటి? మనిషి ఎప్పుడూ తన యోగ్యతాను సారంగా సరదా పడాలి! నాదగ్గిర యిప్పుడు వేరే డబ్బులేదు కావల్సివుంటే యింటి ఖర్చులకోసం వుంచిన డబ్బును వాడుకో. నేను పండ్రెండు రోజులు వస్తుంటాయి. సరేనా?"

సుశీలకు మరుక్కుపోయేంతటి హెచ్చుపాయిలోనే ఉన్నా

"ఇలాంటి దాసికూడుని కట్టుకొని జీవితంపాడుగంతాలి. నాబ్రతుకే ఏం అవేశించిందో - యిలాంటివారికి నన్ను ముడిపెట్టారు

అనేసిన తరువాత తనవుది పొద్దు మాటని సుశీలకు తెలిసింది. కాని ఆమెకు తెలికుండానే ఆ మాటలీ నోటినుంచి వచ్చేసినవి.

ఈ మాటవిన్న సూర్యారావుకు ఒర్పు నశించింది. గదివాకిట్లో ఐమే విషయారితమయినట్టు తోచింది. గబగబా బట్టలు వేసుకుని బయల్దేరాడు వెళ్ళేముందు "మీ నాన్న చేసిన తప్పును నువ్వు సరిదిద్దుకో. నీకు కావల్సినవాళ్ళు ఎవరయినా వుండాలికదా - వాళ్ళవద్ద డబ్బు తీసుకో" అని కఠినంగా చెప్పేసి వెళ్ళాడు

* * *

చాలా సేపటికి లలిత వచ్చింది. హేమ ఆమె భుజంమీదనే నిద్రపోయి వుంది.

"పడుకున్నారా వదినా?" లోపలికొచ్చిన లలిత ప్రశ్నించింది సుశీల లేచికూర్చుని వూరికే పడుకున్నాను. రా లలితా!" అంది

హేమకు స్నానం చేయించాను. భోజనంకూడా అయింది మీరు భోంచేయండి. లేవండి వూరికే ఇవన్నీ పట్టించుకోకూడదు." అంది లలిత

సుశీల లలితచేయి పట్టుకుని "ఇవాళ నువ్వు లేకపోయివుంటే, అన్యాయంగా దీనికి బెబ్బులు తగిలేవి లలితా!" అంది.

సంసారంలో భార్యా - భర్తల పోట్లాట మామూలే అనిపించింది లలితకు. ఎందుకంటే ఆమె తల్లి తండ్రులు పోట్లాట పెట్టుకున్నప్పుడు తన తెలివితో, తమ్ముళ్ళను మెల్లగా అవతలికి దాటించేది అందుకే ఆమె అంది. "ఆఁ! అదేమిటి పెద్దయిదా వదినా? దీన్ని వదుకోబెట్టండి. నేను వెళ్లనా?"

సుశీల మనసు యిప్పుడు శాన్తకుదుటబడింది. హేమను తీసుకుని పక్కమీద పడుకోబెట్టింది

"కొంచెం వుండు లలితా! నీకు ఇంకోపని చెబుతాను ఆ పాత పేపర్లు తీసుకునే ముసలాడువస్తే యిక్కడికి పంపిస్తావా?"

"అలాగే వదినా మీరు వంటింట్లో నింపిపెటుకున్న పాత పేపర్లు ఖాళీ సీసాలు - అన్నీ వేసియండి వాడు తీసుకుంటాడు" అంటూ లలిత వెళ్లిపోయింది

సుశీల కుదుటబడ్డ మనసుతో ఇంటి పనిలో నిమగ్నురాలయింది 'అవును వాటినంతా అమ్మేయడమే మంచిది ఈ ఉపాయం పొద్దున్నే తోచివుంటే యింట్లో ఈగొడవే లేకుండా వుండేది వారితో మాటలుపడే అవసరం కూడా వచ్చేదికాదు. ఆ పాత డబ్బాలు, సీసాలు, పాత పత్రికలు యివన్నీ పెట్టుకుని ఏంచేసుకోవాలి. ఆ మున లాయి తోజూపస్తాడు. ఆరుగు పొరుగు ఆడవాళ్ళు వాడికి ఏమున్నా యిస్తుంటారు. ఆడి ఒక గమ్మత్తే అందరూ [illegible]

సుశీలకు పటరాని సంతోషమైంది ఆమె రూపాయి నోట్లు నాలుగుటిని మళ్లీ మళ్లీ ఎంచుకుంది తిప్పి తిప్పి చూసింది. సరిగ్గావున్నాయి. "పాపం వాడు మంచివాడు మోసంచేయడు ఆ పాత డబ్బాలు, పాత పేపర్లు - అన్నీ తీసుకుని నాలుగు రూపాయి లిచ్చాడు. వారిని రెండు రూపాయలడిగినదానికే నానా మాటలూ అని వెళ్ళారు" అనుకుంది సుశీల.

దాదాపు రెండుగంటల సమయం. స్నేహితురాళ్లొచ్చే వేళయింది సుశీల ముఖం కడుక్కుని, జడేసుకుంది

"హేమను నిద్రలేపాలి. దానికి పాలు కాగించాలి వంట చేసి పెట్టాను సినిమా విడిచిన తరువాత కొంచెం తిరిగివచ్చినా పరవాలేదు వెళ్ళేటప్పుడు తాళంచెవి వాళ్ళకిచ్చివెడితే సరి వారు నాకోసం ఎదురుచూడటం తప్పుతుంది భోజనం టేబుల్‌మీద పెటాను. ఇక నుండి వారిని ఏమీ అడగను. వారి మనసు ఏమిటనేది ఇవేళ తెలిసిందికదా? ఒకటి అని రెండు అనిపించుకుని బదులు వూరికే వుండడమే మంచిది దీనినుంచి ఆత్మాభిమానం కూడా దక్కుతుంది ఈ తెలివి ముందే వుండివుంటే ఎంత బాగుండేది వారు తిటడంవల్లనే కదా నాకు బుద్ధొచ్చింది "

హేమను నిద్రలేపడానికి సుశీల మంచంవైపు నడిచింది. ఎదురుగా బల్లమీద టిఫిన్‌క్యారియర్ అలాగే వుంది దానిమీటూ చీమలు ముసురుకున్నాయి అందులో వుండేవే రెండు ఇడ్లీలు. చట్నీ. అయితే దానికోసం ఎన్ని చీమలు కాచుకున్నాయి సుశీల బల్లదగ్గిరకువెళ్లి టిఫిన్ క్యారియర్‌ను ఒక చేతితో తీసి పట్టుకుని రెండో చేత్తో చీమలను తోసేసింది. విప్పి చూస్తే లోపలకూడా చీమలు నిండిపోయాయి.

"ఇప్పుడు సరిగ్గా రెండు గంటలు వారు టిఫిన్‌తోవేళ. ఇవాళ ఏంతింటారో ఏమో?" సుశీల కళ్ళముందు భర్త వాడిన ముఖం కనిపించింది. "దగ్గుకోసం వర్షాకాలంలో వారికి టానిక్ తీసుకోమని డాక్టరు చెప్పారు దాన్నుంచి ఏమయినా గుణం కనిపించవచ్చు కదా! ఇప్పుడు నాదగ్గర నాలుగు రూపాయలున్నాయి ఇంకొక రూపాయివేస్తే ఒక టానిక్ సీసా వస్తుంది "

ఆమె మనసులో ఒక్కసారి అనేక భావాలు అవరించినాయి సలబిగాలి విడవాలాంది సుశీల మంచం దగ్గిర నిర్గ్రహంలా నిల్చుని ఏమిటో ఆలోచిస్తోంది స్నేహితురాళ్ళు వచ్చేవేళయింది "వాళ్లను వెనక్కు పంపే ఉపాయం ఏమిటా!" అనేదే ఆమెకు పట్టుకున్న చింత!

జీవన గంగ

(శివ పేజీ తరువాయి)

అన్న అర్థమయిన జవాబు మల్లిబాబు నుంచి రావడంతో తృప్తిగా "హమ్మయ్య 'జీవన గంగ'లో వెలిసింది వాన-అనుకుంటాడు 'వాన వెలిసింది' అని రచయిత ప్రారంభించిన వాక్యాన్ని పాఠకుడు చివర కనుకోగలగడమే రచయితవాంఛించి ఉంటాడు; అన్న.

'చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకునే' పెద్ద మనిషి గంగాధరం గారు పేకాటలో ఉండి భార్య 'పవన వేదనతో నానా బీభత్సంగా ఉందని కొడుకు కబురు తెచ్చినా కదలని ఘట్టం చూస్తుంటే" అనుగుం బిడ్డడు బావిలో బడియెనయ్యా లేచిరమ్మన్న తెచ్చువదీ మార్గమెకా" అనిన జాషువా ఖండ కావ్యం స్మరణకు వస్తుంది

మొత్తం మీద గంగాధరంగారి భార్య పాంచ భౌతికమైన బాధల నుండి విముక్తురాలయింది ఈ సన్నివేశంతో కథ ప్రారంభించాడు రచయిత మరణంతో ప్రారంభించి కళ్యాణంతో ముగించిన రచయితకు జీవిత చక్రం మీద ఎంతటి అశాభావమున్నదో అనిపించకపోదు "మరణము జీవయాత్రకు సమాప్తము కాదు" అని భారతీయ తత్త్వవేత్త పలికిన పలుకుకు "జీవన గంగ" ప్రతిధ్వని

ఉవ్వెత్తుగా లేచిపడే తుంగాలతో పాటు మొనళ్ళు గభీరమైన ప్రవాహాలూ నుడిగుండాలూ ప్రశాంత మధ్యదేశమూ ఉన్న ఈ'జీవనగంగ' కు మల్లిబాబు ఒక గట్టు; రెండవ గట్టు లక్ష్మణరావు. యీ ప్రవాహంలో మునిగి ఒడ్డు చేసుకుని ఫలించే లంకలు సుభద్ర జానకమ్మ రాధ ఇందులో ఇసుకతిన్నెలు అన్నపూర్ణ, సుగుణ యీ ప్రవాహవేగానికి చలించకుండా నిలబడ్డ కొండ రమణ కొండచిలువ గంగాధరం, మొనళ్ళు బాబూరావూ, అన్నపూర్ణ భర్తా, రమణతల్లీ, ఒడ్డున తిరిగి పెద్దపులిలా ప్రవేశించి మేకపిల్లగా మారినది లక్ష్మమ్మ గారు మధుసూదనం వగైరా లందరూ యీ జీవనగంగను పవిత్రం చేయడానికి పుట్టిన చేపలు అంతే!

మల్లిబాబు

"జరిగిపోయిందా!", అంటూ ప్రవేశిస్తాడు మల్లిబాబు. అప్పటి కప్పుడే తల్లి మరణించింది తండ్రి యొక్క గంగాధరం అనే కొండచిలువ పీల్చేయడంవల్ల ఇది జరిగిందని మల్లిబాబుకితెలుసు జరిగేదేదో జరుగుతుం" దనే నిర్లిప్తిభావానికి బలి అయినట్టు కూడా తెలిసిన మల్లిబాబు తల్లి చెల్లెలయిన రమణను తరిగిన తండ్రికి పెళ్ళిచెయ్య బోతున్నారని తెలిసి "జరిగేదేదో జరుగుతుంది" అనుకున్న తల్లి కొడుకు లాగే ఇల్లువదలి వెళ్ళిపోయాడు యీ మధ్యలో మాత్రం గంగాధరం గారిని గుల్లచెయ్యడానికి చేసిన జనులకుయధార్థ స్వరూపంతో చిత్రించాడు రచయిత ఇంటి యజమానురాలు చచ్చి ఏడుస్తుంటే వచ్చిన చుట్టాలూ పక్కాలూ తమ అవసరాలనూ అభివృద్ధులనూ అక్కడే తీర్చుకోవడం వేయి పరగలలో ధర్మారావు ఇంట చూపించి. వచ్చిన బంధువులను తరిమించేవరకూ ఊరుకోలేదు విశ్వనాథ్ అనంతర తరం వారు యీసన్నివేశాన్ని ఇంతతీవ్రంగా నడపకపోయినా జ్ఞాతి హుతాశనత్వాన్ని చక్కగానే చిత్రిస్తున్నారు జీవనగంగలో ముందు ముందు మరికొందరు మరణిస్తారు కానీ ఇంత ప్రమాదాలు చూపించడు రచయిత

నరేష్ మల్లిబాబు ఇల్లువదిలేశాడు - అప్పటికి నాలుగు ప్రకరణాలు ముగిశాయి

అయిదో ప్రకరణంనుంచిలక్ష్మమ్మ గారి సంసారమనే మైదానంలోపడి "జీవనగంగ" ప్రవాహపు దూకుడు తగ్గి పదకొండో అధ్యాయంలో "మల్లిబాబు" "లక్ష్మణరావు "లనేరెండు గట్లుకూడ్వగాసాగిపోతుంది అయితే అయిదో అధ్యాయంలో కొత్త కథ ప్రారంభం కావడంతో జాత్యుక్యం కొంత కలిగినా పదకొండో అధ్యాయం వరకూ ప్రారంభ కథా విస్తరణం జరగడం కొంతలోపమే కావచ్చు కాని. కలియబోయే ఉపనదిని ముఖద్వారంనుండి తెద్దామని యత్నించాడు రచయిత భగీరథుడు

మొత్తం మీద మల్లిబాబు వాల్తేరులో చేరి లక్ష్మణరావు అనే ఉద్యోగమని ఆదరానికి పాతుకొని, తన తెలివిని ఉపయోగించి ప్రయివేటు చెప్పుకుంటూ బియే చదువుతుండగా లక్ష్మణరావు అత్తగారు లక్ష్మమ్మగారు కూతురు రాధతో, కడసారవు బిడ్డగోపితో ప్రవేశించడం, అక్కడనుంచి రాధ మల్లిబాబుదగ్గర శిష్యత్వం- లక్ష్మమ్మగారికి కిట్టకపోవటం, మల్లిబాబు బాబురావు అనే సహపాఠితో వేరేగదిలో ఉంటూ మానసిక దౌర్బల్యానికి లోనయి బాబూరావు ప్రయోజకత్వం వల్ల కాపి విగరెట్లు ప్రారంభించడం, అది తెలిసి [illegible] లించడం, (సుందరిస్తున్నా [illegible] [illegible] గడం, ఊహించినట్టే ఉభయులూ దంపతులు కావడంతో ఆ కథ ముగుస్తుంది.

అసలు కథకు జీవనాడి అది.

ఈ నాడికి రక్త ప్రసరణం చేసిన లక్ష్మణరావు.

లక్ష్మమ్మ-లక్ష్మణరావు

మారే సమాజంతో, మనుషులతో ఏ విధమైన సంబంధం లేకుండా, యజమాని కష్ట సుఖాలతో నిమిత్తం లేకుండా లినిపోని గౌరవాల కోసం సమారాధనలూ, సంతర్పణలూ చేసి బాపనిపించి చదరవేసి చదరను బాపచెయ్యడానికి ప్రయత్నించే లక్ష్మమ్మ గారికి మధుసూదనం, రామచంద్రం, గోపి అనే ముగ్గురబ్బాయిలూ నుగుణ, జానకి, రాధ అనే ముగ్గురమ్మాయిలూ. ఇందులో మధుసూదనం భార్య సుభద్రమ్మా, (మధుసూదనానికి జీవితంలో సుభద్రమ్మ పెద అండ మనసు ఉద్రేకపడినా, చిరాకుపడినా ఆమె మాటలు శాంత పరుస్తాయి.... సర్దుకు పోయే మనిషి... 64 పేజీ) జానకి భర్త లక్ష్మణరావూ (నేను చేసేదల్లా మానేజ్ మెంట్. అయితే కష్టపడుతుంటే చూస్తూ ఊరుకోను ఏదో విధంగా నివారణోపాయం ఆలోచిస్తాను..... నిద్రపోవటం భోజనం చెయ్యటం - ఇంతే కాదు జీవితం చాలా ముఖ్యమయిన విలువలున్నాయి మనం వాటిని పరిశీలించటం) నిబ్బరమైన మనుషులు నర్దుకుపోవడం తెలుసు సుభద్రమ్మకు సర్దుకోవడమే కాదు ఎదుటివాళ్ళను సరదాగూడా తెలుసు లక్ష్మణరావుకు ఈకోడలూ, ఆ అల్లుడూ కలిసి లక్ష్మమ్మగారి సంసారాన్ని సుఖమయం చేస్తారు

భయపడి వచ్చేసిన మల్లిబాబు భయానికి దూరదుకాలేదుకాని కొంత అదర్శవాదిగా ఘోర దీనజనోదరణ ప్రారంభిసాడు అని అనుకోవాలి కాదుకాని సహజంగా కనిపించవు చిత్రమేమిటంటే గంగాధరంగారు "హరీ" అనే పరకూ మల్లిబాబుతో పాటు రచయితకూడా ఆ ఇంటివైపు చూడడానికి భయపడడం అటు తిరగానే రమణతోపాటు తనను అత్మీయంగా చూసుకునే అన్నపూర్ణ కలిసే వరకూ ఇదమిద్ధముగా రాలేకపోవడం మధ్యలో మానవీయ దౌర్బల్యాలు అతనిని ఆవహించినా తల్లిలోనిరక్తం అతనిని నిలబెట్టింది జీవనగంగలో కొంత తుంగకూడా అవసరం కనక బాబూరావు చేత ఒక మాతుకరం చేయించి, అతని సహవాసంచేసిన మల్లిబాబుని ఆ పాపానికి దెబ్బతిని పింది రాధకు సన్నిహితుణ్ణి చెయ్యడం కంటె ఆ సమయానికి లక్ష్మమ్మగారిని కాశీయాత్ర చేయించడం కంటె అ సమయానికి లక్ష్మమ్మగారిని కాశీయాత్ర చేయించడం

కవిసార్వభౌముని కవితాసేవ

(శివ పేజీ తరువాయి)

వారి విమర్శలో వాడటం జరిగినదని పండితులోకం యెరుగును. అంతేకాక, వ్యావహారికముపై తమకు వ్యతిరేకత లేదని చెళ్లపిళ్లవారు బాటుటకై, కొన్ని వ్యాసములను వ్యావహారిక భాషలో వ్రాసిరి. యీ రాజీ, శ్రీపాదవారిమీద గల వ్యతిరేకతను పురస్కరించుకొని, గిడుగువారికి, చెళ్లపిళ్లవారికి ఖదిరినది యిది సాహిత్య వీధులో రాజీ. రాజకీయాల్లోని రాజీలనే యెరుగుదుంగాని, సాహిత్యరంగంలో వాటినియెరుగము! కాని జరిగి కుటుంబాలకు సాహిత్యం మాత్రం అడ్డు తగులుతుందా?

అట్టి గిడుగునుగూర్చి శాస్త్రిగారు తమ అంధ్రాభ్యుదయంలో.

"గిడుగు రామమూర్తి పండిగల పిండంబు" అనీ,

"తలు గ్రంథముల బఠించి సాహితి విదంబది యొంతయు సంగ్రహించి" అనీ

"అచ్చుపడియున్న గ్రంథము లన్నియు గొని చదివి యందలి దోషముల్ సంగ్రహించి యున్నవాడు గావున నవిన్నిన్ యనుచు

జెప్పు నారామమూర్తి విశేష ధిషణ " అనీ వ్రాశారు". వాదోపవాదాలు చాలాకాలంరేగి, చాలా దూరం సాగినవి కళాప్రపూర్ణ త్రిపురాన సూర్యప్రసాద రాయకవి, తమ మాతృభాషా సందేశంలో, శ్రీపాదవారిని వారిస్తూ, తమ బృహద్గ్రంథ నిర్మాణానికి యీ అవరోధాల్ని కల్పించుకోవద్దు అంటూ, గ్రామ్య పిచ్చుకగొంతు గోయవ జాలయుధ మేల యెత్తితివయా" అని సర్దుబాటు చేశారు.

కందుకూరి వారి పద్యమంతర్వాత తెలుగుభాషా లోకంలో హెచ్చు సంచలనాన్ని కలిగించింది. గ్రామ్య- గ్రాంథి కవాదోపవాదాలు గిడుగురామమూర్తిజయంతి రామయ్యగారలు పద్మనాయకులు. వేదము, శ్రీపాద పానుగంటి, మొదలైనవారు రచయితలుగా విమర్శల్లోపాల్గొన్నవారు. దానికొరకై ఒక పత్రికను గూడా పెట్టి ప్రచార యుద్ధంలో దూకినవారు శ్రీపాదవారు.

4

[illegible] వారు. సంస్కృతకవులు, తెలుగువుదండులైన పండితులు, తెలుగులో 250 గ్రంథాలు వ్రాశారు; సంస్కృతంలోగూడా రమారమి ఏబది గ్రంథములు వ్రాశారు. వీరి సంస్కృతశైలి అత్యంత సరళంగా, హృద్యంగా వుంటుంది. తెలుగునాట, కోనసీమ వాస్తవ్యుడైన, సంస్కృత సాహిత్యమని జగన్నాథ పండిత రాయనిగురించి వ్రాస్తూ, శాస్త్రిగారు: 'కావ్యాలంకరణజ్ఞ మజ్ఞ జనతాహం కారనిర్వాపణే దక్షంరక్షిత సర్వశాస్త్ర విషయజ్ఞానైక దీపాగుళమ్.

కొంచెం పట్టు తప్పినట్టే అనిపిస్తుంది. పరంధామయ్యగారూ ఈ తుంగలో మునిసే. మల్లిబాబునీ - రాధనూ అమాంతంగా మొగుడూ పెళ్ళాలుగా తెచ్చేసి లక్ష్మమ్మగారికి అభివాదాలు చేయించేదృశ్యం అవిడకు ఆశ్చర్యం కలిగించకపోయినా పాఠకుడికి అనంతృప్తి కలుగుతుంది. లక్ష్మణరావు వంటి వ్యక్తి వివాహవ్యవహారాలలో ఎలా చరించగలడో చూడాలని అశించడం బేసబవుకాదు. సరే, పెళ్లి జరిగిపోయింది.

* * *

పోతే రచయిత కొన్ని కొన్నిచోట్ల కొన్ని కొన్ని విసురులు విసిరాడు - కాలేజ్ ఎన్నికలు అందులో ముఖ్యమైనది. రాజకీయ వాతావరణంతో విద్యాసంస్థలు కలుషితమవుతూన్న మాట యదార్థమేకాని ఇతివృత్తానికిదేమీ అవసరమైన సన్నివేశంకాదు

భాషావిషయకంగాకూడా కొంత చర్చ నడిచింది; అదికూడా రచయిత అనవసరయత్నమే నేమో అనిపిస్తుంది

పోతే మధురమధురమైన తెలుగు అడవాళ్ళదగ్గరే వినిపిస్తుందనే మాట రెండుమూడుసార్లు రచయితనెప్పాడు కాని ఆ తెలుగు పలికించలేకపోయాడు అందులో శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు సిదహస్తులు. అసలీ మాట అన్నదీ అయినేనేమో!

"మంచి సంగీతంవిన్నా
అందమైన పువ్వుల్చిచూచినా
అర్థతపొందని మనసు
ఓ మనసా...."

అన్నమాట చదువుతూంటే

"రమ్యాజివిక్ష్య మధురాంశ్చ
నిశమ్య శబ్దాన్
పర్యుత్సుకీ భవతు...."

అని ఘోషించిన మహాకవి తలపుకు రాకపోదు

"జీవితపు విలువతెలిసి
జీవితాన్ని ప్రేమించేవాళ్ళు
నా కెప్పుడూ గౌరవనీయులే
జీవితం విలువ తెలిసినవారే
తాము బ్రతికి పదిమందికి
బ్రతుకు నేర్పుతారు"

ఇదీ "జీవనగంగ" లో రచయిత సందేశం.

మత్యానామి మహేశ్వరాంశ కలితం మంత్రాదిదేవప్రభా
భాస్వద్దీప్తిత భాస్కరం వరజగ
న్నాథం మహాపండితమ్, అన్నారు.

వారు ప్రభుత్వస్థాన పండితులుగా నుండి మరణించారు. వారొక వీలునామా గూడా వ్రాశారు. ప్రభుత్వం. యితర పనులేమీచేసినను చేయకున్నను, వారి సంస్కృతాంధ్ర గ్రంథముల సమగ్ర పట్టిని తయారు చేయించి, ప్రచురించి, అయా గ్రంథాల్ని తాము ఆంధ్ర సాహిత్య అకాడమీలోవుంచి, శ్రీపాద సాహిత్యభాగంగా దాన్ని పరిగణించి, తమకు, తమ ఆస్థానకవి స్థానానికి గౌరవం చేసుకోవలసి వున్నది.

శ్రీపాదవారు రమారమి డెబ్బది యైదువత్సరాల కాలం రచనలు చేశారు. అంటే మూడుతరాలపాటు వీరి కాలంలో సాహిత్యంలో కందుకూరి వుద్యమం గిడుగువారి "నవ్యసాహిత్య (లేక, భావకవిత్వ) వుద్యమం అభ్యుదయ లేక ప్రజా సాహిత్యోద్యమం అతివాస్తవిక కవితోద్యమం వచ్చినవి త్రిపురనేని వారి విప్లవ కవితోత్సవం వచ్చింది. ఇవన్నీ వచ్చినా, శ్రీపాదవారు శ్రీపాదవారుగానే వున్నారు. మారలేదు కదలలేదు, కదలింపలేదు.

శ్రీపాదవారి కాలంలో సాహితీ ప్రభంజనం జరిగింది అది తిరుపతి వేంకటేశ్వర కొప్పరపు సోదరకవుల అవధాన పోరాటంవల్ల కలిగింది. ఎందరిందరో అందులో పాల్గొన్నారు. కవితాసాహితి జనతలోకి. జనం కవితా సాహితిలోకి మరలింపులు జరిగినై గురువరులవరలు, శిష్యవరంపరలు బయలుదేరినై కాని, శ్రీపాదవారు శ్రీపాదవారుగానే వుండిపోయారు వారి రచనలు వారివేగాని, వారికొక వుద్యమం వరంపరలు లేవు కావలిసన్న బాదరబందీ లేదు వారు పండితులు, ఏకైకులైన పండితులుఅటులనే విలుచిరి, నిలిచిపోయిరి.

5

కృష్ణమూర్తిశాస్త్రిగారి రచనలు బహుళములు. వచనములు, పాటలు, కథలు, ప్రబంధములు, పురాణములు, జీవితచరిత్రలు ప్రాయికములు చారిత్రోపాదులు కలవు.

[illegible] వారికి కృతజ్ఞతలు [illegible], తిలకన్నా, వారి కవుల పరిచయాలు విషయగర్భితములు, [illegible] వ్యక్తి గతాన్ని చూచిన సందర్భోచిత కనబడుతుంది